18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 2 నవంబర్ 2024 పేజీలు : 10

### రాష్ట్ర శాసన సభాపతి నివాసంలో

# ఘనంగా దీపావళి సంబరాలు

**- వేడుకల్లో బానసంచా కాల్చి సంబరాలు జరుపుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 01):అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం దీపావళి పండుగను కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులతో కలిసి తన అధికార నివాసంలో జరుపు కున్నారు.ముందుగా పూజ గదిలో ధన్వంతరి పూజ నిర్వహించి అందరికీ తీర్థ ప్రసా దాలను అందిం చారు.అనంతరం కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులతో కలిసి ప్రసాద్ కుమార్ బాణాసంచా కాల్చారు.దీపావళి పండుగను పురస్కరించుకుని స్పీకర్ నివాసాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

### మౌలిక వసతుల కల్పనకు

# ప్రభుత్వం పెద్దపీట

- కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం
- ప్రజాపాలనకై సాహసోపేతమైన నిర్ణయాలు
- నిరుద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన ప్రజా ప్రభుత్వం
- గత ప్రభుత్వ వైఫల్యం పేదలకు శాపం
- ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబన్ 01): బీఆర్ఎస్ మాదిరి తమది మాటల ప్రభుత్వం కాదని.. చెప్పింది చేసి చూపించే చేవ, చిత్తశుద్ధి కలిగిన ! చేతల ప్రభుత్వమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లోని పలు డివిజన్లలో రూ. సుమారు 7 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌తో కలిసి శంఖుస్థానలు చేశారు. మిగతా 3లో

# నాణ్యమైన ఆహారం, మౌలిక వసతులు కల్పించాలి

- డిమాండ్ చేస్తూ కొత్తగూడెం జాతీయ రహదారి పై ధర్నా చేసిన బీసీ గురుకుల విద్యార్థులు
- గురుకుల హాస్టల్ లో మౌళిక వసతులు కల్పించాలని జాతీయ రహదారిపై విద్యార్థుల ధర్నా
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన... అధికారులు స్పందించలేదని విద్యార్థుల ఆరోపణ
- విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం - ఎస్ఎఫ్ఐ



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్-01): గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారంలోని బీసీ గురుకుల విద్యార్థులు శనివారం హైదరాబాద్-విజయవాడ జాతీయ రదాహరిపై ఆందోళన చేపట్టారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారం పెట్టడంలేదని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్పందన లేదని అందుకే నిరసన వ్యక్తం చేస్తు జాతీయ రహదారి పై ఆందోళనకు దిగారు. నాణ్యమైన విద్యాభోదన చేయడం లేదని విద్యార్థులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే.. ఎంజేపీఎస్ చంద్రయాణ గుట్ట, ముషీరాబాద్ కు చెందిన విద్యార్థులు శుక్రవారం ఉదయం విజయవాడ జాతీయ రహదారి కొత్త గూడ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. తమ సమ స్యలను పరిష్కరించాలని ఆందోళన చేపట్టమన్నారు. మిగతా 2లో

# దోమలో దారుణం

**-మైనర్ బాలికపై ఐదుగురు వ్యక్తుల అత్యాచారం - పోలీసుల అదుపులో నిందితులు - మండలంలోని ఓ గ్రామంలో ఘటన**



దోమ,మేజర్‌న్యూస్(నవంబర్ 01):ఓ మైనర్ బాలికపై ముగ్గురు మైనర్ బాలురు, ఇద్దరూ మేజర్ బాలురు అత్యాచారానికి పాల్పడ్డ సంఘటన వికారాబాద్ జిల్లా దోమ మండలంలో చోటు చేసుకుంది.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఓ గ్రామంలో 8వ తరగతి చదువుతున్న ఓ మైనర్ బాలికతో గత కొన్ని నెలల నుండి అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ తో పరిచయం ఏర్పడంతో చనువుగా మెలిగారు.అదే అణువు చూసుకుని అక్టోబర్ 28న పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత సాయంత్రం మాయమాటలు చెప్పి మైనర్ బాలుడు ఇంటిలోకి తీసుకువెళ్లాడు.అప్పటికే ఫ్రీ ప్లాన్తో ఉన్న 3 మైనర్లు,2 మేజర్లు మొత్తం ఐదుగురు అత్యాచారానికి పాల్పడ్డారు.ఎక్కడ వెళ్ళావని తల్లిదండ్రులు కూతురును మందలించడంతో జరిగిన విషయాన్ని చెప్పడంతో అదే రోజు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నిందితులను అదుపులోకి తీసుకున్న విచారిస్తున్నారు. ప్రస్తుతం నిందితులు డిఎస్పి కస్టడీలో ఉన్నట్లు సమాచారం.

★నింధితులపై పోక్స్ చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు....

ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తులపై 96,172,127,76,351, సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపారు.

### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల

# దరికి చేరని అధికారుల చర్యలు

- తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమార్కుల వంత పాడుతున్న మున్సిపల్ అధికార యంత్రాంగం
- మున్సిపాలిటీలో పుట్టగొడుగుల వెలుస్తున్న అక్రమ నిర్మాణాల దరికి చేరని అధికారుల చర్యలు
- పత్రికా ప్రకటనలకే చేరువైన అధికారుల చర్యలు, ప్రత్యక్ష చర్యల్లో శూన్యం







తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (నవంబర్ 01) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి లో జరిగే అక్రమ నిర్మాణాలకు మున్సిపల్ అధికారులు కొమ్ముకాస్తున్నారు. అధికారుల కళ్ళ ముందే మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల వెలుస్తున్న మున్సిపాలిటీ ఉన్నతాధికారి అయిన కమీషనర్, మరోవైపు టౌన్ ప్లానింగ్ యంత్రాంగం కనీస చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. అక్రమార్కుల ముడుపులకు కొమ్ముకాస్తూ అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఘాటుగానే వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు అందిన అధికారులు మాత్రం తూ.. తూ.. మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. మున్సిపాలిటీ పరిధి 18వ వార్డు, తొర్రూర్ రాజీవ్ గృహకల్ప సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా భారీ కమర్షియల్ షెడ్ నిర్మిస్తున్నారని మొదటి నుండే మున్సిపల్ అధికారులకు అనేక పిర్యాదులు అందిన పూర్తి స్థాయిలో నిర్మాణం అయ్యేవరకు కూడ అధికారులు చూస్తూ, చూడకపోవడంలా ఉండటం అధికారులకు కొత్తేమి కాకుండా పోయింది. మిగతా 2లో

# నాణ్యమైన ఆహారం, మౌలిక వసతులు కల్పించాలి

***మొదటిపేజీ తరువాయి...*** హాస్టల్లో తమకు నాణ్యమైన ఆహారం పెట్టడం లేదని.. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని అందుకే రోడ్డు పై నిరసన తెలియజేస్తున్నామన్నారు. హాస్టల్లో ఏ సంఘటన జరిగినా సీరియర్ విద్యార్థులపై వెట్టి మమ్మల్ని నానా ఇబ్బందులు పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో కనీస సదుపాయాలు లేవని, మరుగుదొడ్లు దారుణంగా ఉంటాయని తెలిపారు. తమ హాస్టల్ ఉన్న సమస్యను చెప్పుకుంటామంటే ఎక్కడో అడవుల్లో ఉండటంతో అందుకే మేము ఆందోళన చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. తమకు న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. కొద్దిసేపు వాహనదారుల ఇబ్బందులు పడ్డారు.

నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం: ప్రిన్సిపల్

గురుకుల విద్యార్థుల ఘటన సంబంధించి ప్రిన్సిపల్ నారాయణరెడ్డి వివరణ కోరగా... ఇక్కడ విద్యార్థులు 6వవ తరగతి నుంచి 12వరకు చదువుకునే విద్యార్థులుంటారు. కొద్ది మంది విద్యార్థుల అత్యుత్సాహం వలనే మిగతా విద్యార్థుల సైతం తప్పుదోవ పట్టే విధంగా ప్రసరిస్తున్నారని తెలిపాడు. ఏమీ చెప్పిన వినకపోవడం.. మాకే ఎదురు మాట్లాడడం చేస్తుంటారు. గతంలో ఇలాగే చేస్తే కుంటుంబసభ్యులకు, పోలీసులకు పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించామన్నారు. ఆయన వారిలో మార్పు రావడంలేదు. వచ్చే విద్యా సంవత్సరానికి వారి కుటుంబ సభ్యులను పిలిపి టీసీ ఇచ్చి ఇక్కడ నుంచి పంపించేస్తామన్నారు. విద్యార్థులు చేసే ఆరోపణల్లో వాస్తవాలు లేవన్నారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు.

హాస్టలను సందర్శించిన ఆర్ సీఓ

గురుకుల విద్యార్థుల ఆందోళన జయజయ సమాచారం తెలుసుకున్న సంబంధిత అధికారులు బాటసింగారంలో ఉన్న హాస్టల్ కు వెల్లి తనిఖీలు చేసి... విద్యార్థలను వివరాలు కోరినల్లు విశ్వసీయ సమాచారం. విద్యార్థులకు రక్షణ కరువుబీ ఎస్ఎఫ్

గురుకుల హాస్టల్ విద్యార్థలు సమస్యలతో హాస్టల్ నుంచి విజయవాడ జాతీయ రహదారి కిలో మీటర్ దూరం ఉంటుంది. హాస్టల్ నుంచి నడుచుకుంటూ వచ్చి ఆందోళన చేసే వరకు ఎక్కడ సిబ్బంది ఏమీ చేస్తున్నారని ఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుడెం శివకుమార్ అధికారుల ప్రశ్నించారు. హాస్టల్లో చదువునే విద్యార్థులు ఎప్పుడు వస్తున్నారో.. ఎప్పుడు పోతున్నారో కూడా తెలుసుకోలేని పరిస్థితుల్లో ప్రిన్సిపల్ ఉన్నారన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. రాష్ట్రం అనేక చోట్ల విద్యార్థులు చేసిన ఆందోళలలో ప్రభుత్వ తప్పిదాలు ఉన్నాయని ఆ తప్పిదాలను ప్రభుత్వం సరిచేసుకోవాలని ఆయన కోరాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి గురులు విద్యార్థల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# దసరా పాయే.. దీపావళి పాయే.. ఏఎమ్‌సి పాలకవర్గం ప్రకటించేదెన్నటికో..!

- కాంగ్రెస్ అగ్రనేతల మధ్య సఖ్యత కొరవడి ఉత్కంఠగా ఆమనగల్లు మార్కెట్‌కమిటీ పాలకవర్గ ఎంపిక
- చైర్మన్, వైస్ చైర్మన్, ఒక డైరెక్టర్ పదవులు కడ్తాల్ మండలానికే దక్కి మాడ్గుల, తలకొండపల్లికి చెరో నాలుగు, ఆమనగల్లుకు రెండు డైరెక్టర్ పదవులు దక్కనున్నట్లు ఇటీవల జోరందుకున్న ప్రచారం
- రైతుసమస్యలపై అవగాహన లేనోళ్ళకు పాలకవర్గంలో డైరెక్టర్లుగా స్థానం దక్కనున్నందన్న ప్రచారంతో కాంగ్రెస్ సీనియర్ల గగ్గోలు
- పాలకవర్గ ఎంపికపై నియోజకవర్గ అధినేత పునఃపరిశీలన చేస్తున్నట్లు సమాచారం




మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 01): దసరా పాయే.. దీపావళి పాయే ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటికి పాలకవర్గ ఎంపిక మాత్రం జరుగడం లేదని మాడ్గుల మండల ప్రజలు నిట్టూరుస్తున్నారు. పూర్వపు పంచాయతి సమితి పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, నూతన మండలమైన కడ్తాల్ పరిధిలోని గ్రామాలు, తాండాల రైతులు పండించే పంట ఉత్పత్తులకు మధ్య దళారులు లేకుండ ప్రభుత్వం ద్వారా మద్దతు ధర మొదలు వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన వ్యవసాయ మార్కెట్‌కమిటికి గత కొంతకాలంగా పాలకవర్గం లేక ఇబ్బందులు ఎదురవుతున్నవి. కాగా కల్వకుర్తి నియోజకవర్గంలోని రెండు మార్కెట్‌కమిటిలకు గాను ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి చైర్మన్ పదవి బిసి మహిళకు రిజర్వ్ కావడంతో ఆ పదవికి కడ్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన బ్లాక్ కాంగె రస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ సతీమణి యాట గీతతో పాటు మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ యాచారపు స్వరూప గౌడ్‌ల పేర్లు ప్రధానంగా వినిపించాయి. అదే విధంగా వైస్ చైర్మన్‌గా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గూడూరు భాస్కర్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చినవిషయం విధితమే. అయితే ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటిలో 11 మంది డైరెక్టర్లు ఉంటారు. ఈ పదవులకు కడ్తాల్ మండలం నుండి ఒకరికి, ఆమనగల్లు మండలానికి చెందిన ఇద్దరికి, తలకొండపల్లి మండలానికి చెందిన నలుగురికి, మాడ్గుల మండలానికి చెందిన నలుగురి పేర్లు సంబంధితశాఖకు సిఫారస్ చేయబడ్డట్లు గుసగుసలు వినిపించాయి. అయితే ఈ పదకొండు మంది పేర్లలో కొందరు సీనియర్లు మినహా మిగతావారికి రైతు సమస్యల పట్ల అవగాహన లేదని, మరికొందరు గత యేడాది కిందటే ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరినవారికి నామినెటేడ్ పదవిని కట్టబెడితే దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ జెండా మోస్తూ కష్టనష్టాల మధ్య పార్టీ అభ్యున్నతికి పాటుపడ్డ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ సీనియర్లు పలువురు నియోజకవర్గ అధినేత, ఎమ్మెల్యే కసిరెడ్డి వద్ద వాపోయినట్లు సమాచారం. దీంతో గత పది రోజులకిందట వెలువడాల్సిన ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి పాలకవర్గ ఎంపికలో మార్పులు, చేర్పులతోనే పుణ్యకాలం కాస్త పూర్తయ్యేలా వుందని, పార్టీ సీనియర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కమిటి ఎంపికపై పునఃపరిశీలన చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ ఎంపికలో కాంగ్రెస్ నియోజకవర్గ అధినేతకు సవాల్‌గా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు.

# సభ్యులు సంఘ సేవలను వినియోగించుకోవాలి

## సత్య సాయి వరస్పర నహాయక నహకార పొదువు సంఘము లిమిటెడ్ అధ్యక్షుడు నూర్యనారాయణ

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )పొదువు సభ్యులు సంఘ సేవలను సద్వినియోగం చేసుకునేలా పాలకవర్గం కృషి చేయాలని మార్కండేయనగర్ లోని సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదువు సంఘం లిమిటెడ్ అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అన్నారు. ప్రతి సభ్యుడు, సభ్యురాలు తమ కుటుంబ అవసరాలకు సంఘం నుంచి పొందే అప్పుతో పాటు ప్రతి నెల చేసే పొదుపు విషయంలో నిక్కచ్చిగా సంఘ నియమాలు పాటిస్తే బయట అప్పులు చేసి నష్టపోవాల్సిన పరిస్థితులు రావని ఆయన తెలిపారు. సంఘం 25వ వసంతంలోకి అడుగుపెట్టిన సత్యసాయి పరస్పర సహాయక సహకారం పొదుపు సంఘం కార్యాలయంలో దీపావళి పర్వదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాలకవర్గ సభ్యులతో కలసి ఆయన ధనలక్ష్మీ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించి, పాలకవర్గ సభ్యులతో కలసి తారాజువ్వలు వెలిగించి దీపావళి వెలుగుల సంబురాలు చేపట్టారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు సంఘాబివృద్ధికి అందిస్తున్న తోడ్పాటు మరింత పెంచాలని ఆయన కోరారు. ప్రతి పొదువు సభ్యుడు, సభ్యురాలు గతంలో మాదిరి ప్రైవేట్ బ్యాంకుల, ఫైనాన్స్ ల పై ఆధారపడే దోరణి పూర్తిగా అరికట్టి సామూహికంగా సంఘం ద్వారా కావలసిన రుణాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రణాళికబద్దంగా



ముందుకు వెళుతున్నామన్నారు. పాలకవర్గ సభ్యులకు మిఠాయి బాక్స్ తో పాటు అమ్మవారి ఆశీర్వాదంగా వెండి బిళ్లలను సంఘ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్ తో కలసి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సలహాదారులు గద్దె క్రిష్ణ, ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి వాసు, ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, సహాకార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు విడెం రమేష్, శిరందాను నరేందర్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

### తుర్కయంజాల్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల

# దరికి చేరని అధికారుల చర్యలు



***మొదటిపేజీ తరువాయి...*** అలాగే ఇంజాపూర్ గ్రామం నుండి హయత్ నగర్ వెళ్లే రహదారిలో మరో భారీ షెడ్ ను నిర్మిస్తున్నారు. కోహెడ గ్రామంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం నూతనంగా నిర్మిస్తున్న భవనం పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా భారీ షెడ్ ను నిర్మిస్తున్నారు. ఇవన్నీ అక్రమ నిర్మాణాలే అని తెలిసిన అధికారులు నిర్మాణాదారుల , రాజకీయ నాయకుల ఒత్తిడి లకు లోనై అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాల వల్ల మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండిపడుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. తక్షణమే అక్రమాలపై చర్యలు తీసుకొని మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇనాం భూమి దళితులకు వచ్చే వరకు పోరాటం



కందకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): దళితులకు చెందిన ఇనాం భూములను తమ పేరు వచ్చే వరకు పోరాటం చేస్తామని రైతులు హెచ్చరించారు. మండలంలోని నేదునూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 154లో 1-35 గుంటల ఇనాం భూమి ఎలాంటి ఫైల్ నంబర్ లేకుండా మునగాల వెంకట్ రెడ్డి పేరును అధికారుల తప్పిదంతో రికార్డులలో ఎక్కించారని గ్రామానికి చెందిన పేద దళితరైతులు గత 5 రోజులుగా పోరాటం చేస్తున్నారు. పోరాటంలో భాగంగా శుక్రవారం నేదునూరు గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య అధ్యక్షతన సీపీఎం పార్టీ కందుకూరు సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అంకగళ్ల కుమార్ సంఘీభావం తెలుపుతూ.. గత 40 సంవత్సరాలు ఇనాం భూమి పట్టా కాలంలో వచ్చి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా ఇతరుల పేరులోకి మార్చడం అధికారులు తప్పిదంతోనే జరిగిందని ఆరోపించారు. ఆనాటి మాజీ సర్పంచ్ మునగాల లింగారెడ్డి ప్రోద్భలంతోనే రికార్డులు మారియని అన్నారు. దళితులు హైద్రాబాద్‌కు ఎట్టిలు మోస్తే ఇచ్చిన ఇనాం భూమి తెలిపారు. వందల ఎకరాలు ఉన్న లింగారెడ్డి తన ఇష్టాను సారంగా రికార్డులు మార్పిడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారులు వచ్చి వెంకట్‌రెడ్డి పేరును తొలగించి దళితుల పేర్లమీద ఓఆర్సీ ఇవ్వాలని లేనిలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, గ్రామ పెద్దలు రంగని చెన్నయ్య,ఆదిరాల నర్సింహ, మిద్దె రాజయ్య,నర్సింహ, శ్రీహరి, బాబయ్య. బొర్ర సురేష్, మహిళలు పాల్గొన్నారు.

## కమిషనర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన అర్జున్



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): జల్‌పల్లి మున్సిపాలిటీ కమిషనర్‌గా బి వెంకట్‌రామ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జల్‌పల్లి మున్సిపాలిటీ యూత్‌వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్ శుక్రవారం కమిష నర్‌ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తమ నుంచి ఎలాంటి సహకారం కావలన్నా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, కాట్రగడ్డ వాసు బాబు తదితరులున్నారు.

# ప్రభుత్వం రైతులకిచ్చిన హామీలను అమలు చేయాలి

–రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాలమల్లేష్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 1) :తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 అందిస్తామని ప్రభుత్వమిచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.బాలమల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చేవెళ్లలోని అంబేద్కర్ భవనంలో శుక్రవారం జె.అంజయ్య అధ్యక్షతన జరిగిన ప్రజాసమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై సెమినార్‌కు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.బాలమల్లేష్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అట్టడుగు వర్గాల చెందిన వ్యవసాయ కూలీల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12000 అందిస్తానని హామీ ఇచ్చారు. హామీని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో జాతీయ ఉపాధి పథకం ప్రధాని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ఎత్తివేయడానికి కుట్రలు పన్నుతుందని విమర్శించారు. ఉపాధి పని చేస్తున్న కేంద్రాల్లో వ్యవసాయ కూలీలకు రెండుసార్లు మాస్టర్ వేసుకుని ఫోటోలు తీయడం సరైన పద్ధతి కాదు అని మండిపడ్డారు. రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ.... డిసెంబర్ 7,8 తేదీల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశాలు శంషాబాద్‌లో నిర్వహిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 200మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీంభరత్, వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య, ఏఐటీయూసీ అధ్యక్షులు కె.రామస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రభులింగం, రైతుకూలీ సంగం రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శులు సత్తిరెడ్డి, జంగయ్య, సుధీర్, మహిళా నాయకురాలు మంజుల, స్వరూప, నాయకులు మధు, రఘురాం తదితరులు ఉన్నారు.

## కులగణనకు సిద్ధం కావాలి : కెఎల్ఆర్

- ఆర్థిక, కుల వివక్షత తొలిగి అందరం సమానమే
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు01): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తలపెట్టిన కుల గణన సర్వేకు కాంగ్రెస్ శ్రేణులు పూర్తిగా అధికార యంత్రాంగానికి సహకరించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.శుక్రవారం కుల గణనగురించి పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ..

ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్న కుల గణన సర్వే 30 నాటికి పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలుస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.దేశ అభివృద్ధి ఫలాలు పేద వర్గాలకు అందేలా రాజ్యాంగం ప్రసాదించిన సమాన హక్కులు బడుగు బలహీన వర్గాలకు అందేలా కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు కిచ్చెన్నగారు.భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ చెప్పినట్టు అన్ని వర్గాలకు సమ న్యాయం జరగాలంటే కుల గణన సర్వే అవసరమని తెలిపారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో చేపట్టబోయే ఈ సర్వేపై విపక్షాలు అనవసర రాద్ధాంతం చేయకుండా... మేధావులు, సామాజిక వేత్తలు, కుల సంఘాల పెద్దలు సహకరించి అమూల్యమైన సలహాలు ఇవ్వాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.

## ఎమ్మెల్యేకి దీపావళి శుభాకాంక్షలు...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 01): దీపావళి పండుగను పురస్కరించుకొని రాజేంద్రనగర్ శాసన సభ్యులు ప్రకాశ్‌గౌడ్‌కి మణికొండ మున్సిపల్ కౌన్సిలర్స్ ఆయన నివాసం వద్ద కలిసి దీపావళి పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రామక్రిష్ణారెడ్డి, బుధొళ్లు కావ్య శ్రీరాములు, శైలజ, యాలల లావణ్య, జ్యోతితో పాటు పాల్గొన్నారు.

## బకాయిలు చెల్లించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబర్01) : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ షాద్‌నగర్ ఇంచార్జి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8 వేల రూపాయలకు పైగా బకాయిలు విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేస్తామని చెప్పారని, కానీ అధికారంలోకి వచ్చాక మాట తప్పారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేష్ రాథోడ్, పాల్గొన్నారు.


## చీకటి వెలుగుల వలే అందరి జీవితాల్లో విజయాలు

### ప్రతి ఇంట దీపావళి సంబరాలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 01) : చీకటి వెలుగుల వలే అందరి జీవితాలలో సఖల విజయాలు పొందాలని కాంగ్రెస్ యువనాయకులు కనకమామిడి అంజయ్య పేర్కొన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చీకటి వెలుగుల కాంతులలో ప్రజలందరు దీపావళి పండుగను యువకులు, చిన్నా పెద్ద తేడా లేకుండా ప్రతి ఇంట నరక చతుర్దశి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కనకమామిడి అంజయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. భవిష్యత్తులో చెడుని తొలగించి మంచి గ్రహించాలని, అందరి హృదయాలలో దీపాల కాంతులు విరజిల్లే విధంగా జీవించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలందరు లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. మిఠాయిలు పంచుకుని సాయంత్రం వేలలో ప్రతి ఇంటి ముంగిట దీపాలతో టాపాసులు పెల్చారు.

## రెడి మిక్స్ ప్లాంట్‌తో ఇబ్బందులు...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 01): మణికొండ మున్సిపల్లోని మై హోమ్ అవతార్ హోల్ మార్చు వినినియా గృహ సముదాయం వద్ద సరైన అనుమతులు లేకుండా పెట్టినటువంటి బిల్డర్ వాసవి అట్లాంటిస్ పేరుతో క్యాప్టివ్ రెడీ మిక్స్ ప్లాంట్‌కి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పర్మిషన్ ఇవ్వగా ప్రస్తుతం అక్కడ పరిస్థితులు ఇబ్బంది కరంగా మారాయని ది సిటిజన్ కౌన్సిల్ వారు పోల్యూషన్ బోర్డు వారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడి మిక్స్ వలన రోడ్లన్ని గుంతలుగా మారి దుమ్ము దూళితో అనేక సమస్యలు వస్తున్నాయని పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షులు అంది లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ మహమ్మద్, ఉప కార్యదర్శి బొమ్ము ఉపేందర్‌నాథ్‌రెడ్డి, స్థానికులు గౌతం కృష్ణ, హసీం, మణి కంత తదితరులు పాల్గొన్నారు.

## సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 01) : దీపావళి వేడుకల్లో యాదవ సోదరులు నిర్వహించే సదర్ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతాయని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ మల్లికార్జున యాదవ సంఘం కోకాపేట్ ఆధ్వర్యంలో యాదవ సదర్ సాయత సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దున్నపోతుల నృత్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఏ.మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, నార్సింగి మున్సిపల్ వైస్ చైర్మెన్ విజయ్‌బాబు, మాజీ సర్పంచ్ యాదగిరి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పాండు ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 01): మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన బీమల అనుసూయ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, సంఘం సభ్యులతో కలిసి పార్థివ దేహానికి నివాళ్ళర్పించి, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శులు వెంకటేష్, జంగయ్య, యూత్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కొర్ర సురేందర్, ఎల్ల ఉదయ్, నాయకులు గోరెంకల యాదయ్య, శ్రీశైలం, జంగ య్య, బాలేష్, శేఖర్,నరేందర్, హరికృష్ణ,లక్ష్మణ్, లింగం ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 1) :దీపావళి పండుగను పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం దీపావళి పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా బాణసంచాలు కాల్చుతూ సంబరాల్లో మునిగితేలారు. వ్యాపారులు సైతం దుకాణాలకు మామిడి తోరణాలు, రంగురంగు పూలతోరణాలతో అందంగా ముస్తాబుచేశారు. సాయంత్రం వేళల్లో వ్యాపారులు, ప్రజలు, భక్తులు లక్ష్మిదేవతకు ప్రత్యేక పూజలు చేశారు.

## డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు పట్ల హర్షం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 1) :వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం చేవెళ్ల పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ సంక్షమ పాఠశాల(ఎంజేపీటీ), కళాశాల విద్యార్థినీలు కేక్‌కట్ చేసుకుని స్వీట్లు పంచుకున్నారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థినీలు మాట్లాడుతూ.... ప్రభుత్వం డైట్, కాస్మోటిక్స్ చార్జీలను పెంచడంపై తీసుకున్న నిర్ణయం మాకు ఎంతగానో ఆనందం కలిగించిందని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసింహ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎందరికో ఆదర్శం

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

● జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 01):దేశ రక్షణ, సమగ్రత కోసం భారత దేశ ప్రథమ హోం శాఖ మంత్రి, ఉప ప్రధాని ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చేసిన సేవలు మనకందరికీ ఆదర్శమని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బ్రిటిష్ పాలన అనంతరం ఎన్నో స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న భారత భూ బాగాన్ని తన దృఢమైన నిర్ణయాలతో ఏకం చేసి దేశ రక్షణ కోసం, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు చేసిన సేవలు మనకందరికీ ఆదర్శమని అన్నారు.కలెక్టరెట్ కార్యాలయంలో భారత తొలి ఉప ప్రధాని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" కార్యక్రమాన్ని పురస్కరించుకొని సర్దార్ వల్లభాయి పటేల్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘననీగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విశాల భారతావని ఏకతాటి పై నడిపించి, భారత ప్రథమ హోం శాఖ మంత్రిగా పనిచేసిన వల్లభాయ్ పటేల్ ఎందరికో ఆదర్శమని, వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ రక్షణ సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిది పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం దేశ సమగ్రత కోసం శ్రమించిన ధీరత్వం, దేశ విభజనతో వందలాది సంస్థలను ఒక్కటి చేసిన మహనీయుడని, భారత యూనియన్ లో కలవడానికి ఇష్టపడని హైదరాబాద్ ప్రాంతాన్ని సైనిక చర్య ద్వారా యూనియన్ లో కలిపి ఇక్కడి ప్రజలు మన్ననలు పొందారని, వారి పోరాటం తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆయుధంగా పని చేసిందని అన్నారు. వారి సేవలను గుర్తుచేసుకుని, స్మరించుకున్నారు. యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబంలో జీవిస్తూ జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర సమరయోధులకు నిజమైన నివాళి అవుతుందని అన్నారు. అనంతరం ఐక్యత భావం పెంపొందించేలా అధికారులు, సిబ్బంది అందరిచే రాష్ట్రీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొరియర్ పేరుతో కొత్త రకం మోసం

● ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 01): కొరియాల పేరుతో కొత్తరకం మోసానికి సైబర్ నేరగాళ్లు పాల్పడుతున్నారని ఎస్ఐ అన్వేష్ కుమార్ రెడ్డి తెలిపారు.పోలీస్ స్టేషన్ లో ఆయన మాట్లాడుతూ.... సైబర్ నేరగాళ్లు కొత్తరకం మోసాలకు పాల్పడుతున్నారని కొరియర్ లో మీ పేరిట నిషేధిత పదార్థాలైన డ్రగ్స్ లాంటివి పంపిస్తున్నారని ఎవరికో చేరవలసిన కొరియర్లు డి హెచ్ఎల్,ఫెడెక్స్, ఇండియన్ పోస్ట్ఆఫీస్ లాంటి కొరియర్ వాళ్లమని, క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని సైబర్ నేరగాళ్లు మీకు ఫోన్ చేస్తారని,వెంటనే మీకు వీడియో కాల్ లో ఒక పోలీస్ అధికారి లాగ ఒకడు యూనిఫార్మ్ వేసుకుని,చేతిలో వాకీ టాకీ పట్టుకొని బిల్డ్ అప్ ఇస్తూ,మీకు అరెస్టు వారెంట్ కూడా జారీ అయిందని, మీకు వాట్సాప్ లో కానీ టెలిగ్రామ్ లో అరెస్ట్ అవుతారని మీకు లెటర్లు పెడుతారన్నారు.వాటిని చూపించి డబ్బులు దండుకుంటారని వాళ్ళను చూసి మీరెవ్వరూ భయపడకుడా అవన్నీ మోసపు మాయమాటలు, చెప్పిమిమ్మల్ని భయభ్రాంతులకులోను చేసి, మీ దగ్గర డబ్బులులాగే ప్రయత్నం చేస్తారు కాబట్టి ఎవరూ నమ్మి మోసపోవద్దని తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.

# అనంతగిరి ప్రదక్షిణను అధికారికంగా నిర్వహించాలి

● జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

● అనంతగిరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 01):ప్రతీ సంవత్సరం నిర్వహించే అనంతగిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని అనంత పద్మనాభ స్వామి ఆలయం తరపున దేవాదాయ శాఖ తరపున అధికారికంగా నిర్వహించాలని అనంతగిరి ఆలయ పరిరక్షణ సమితి, గిరిప్రదక్షిణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఈఒ, మునిసిపల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతీ సంవత్సరం జరిగే జాతర ఉత్సవాలకు భక్తులు లక్షల సంఖ్యలో హాజరు అవుతారని చెప్పారు. భక్తులకు కనీస సౌకర్యాలైన మంచి నీరు మరుగు దోడ్లు తదితర వసతులు లేక భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దేవస్థానం తరపున అన్నదానం చేయాలని కోరారు.అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బందోబస్తు సిబ్బందిని పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు నర్సింలు,శ్రీనివాస్,డా.రాజశేఖర్,పాండు గౌడ్, నరోత్తంరెడ్డి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌బోర్డు భూములను నిషేదిత జాబితా నుండి తొలిగించాలని ఎంపి ఈటెలకు వినతి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 01) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలలో నిషేదిత జాబితాలో ఉన్న వక్ఫ్ బోర్డు భూములను జాబితా నుండి తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మాల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్‌ను మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పోచారం, ఇస్మాయిల్ ఖాన్ గూడ, అన్నోజిగూడ, యంనంపేట్, కొర్రెముల, కాచవాని సింగారం, ప్రతాప్ సింగారం గ్రామాలలో మొత్తం 64 ఎకరాల వక్ఫ్ బోర్డు భూములను నిషేదిత జాబితాలో చేర్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇట్టి భూములను నిషేదిత జాబితా నుండి తొలిగించే విధంగా కృషి చేయాలని కోరారు. అంతకుముందు ఎంపి ఈటెల రాజేందర్‌కు మిఠాయి అందించి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు నర్రి కాశయ్య కురుమ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 01): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం వంటిదని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి పార్వతమ్మ, బొట్య నాయక్ తండాకు చెందిన విస్లావత్ రమేష్ నాయక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన డా.వై.వెంకట రవణ



అదనపుకలెక్టర్ లింగ్యానాయక్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిఎం అండ్ ఎచ్ఓ వెంకట రవణ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 01): వికారాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ వెంకట రవణ శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది మరియు ప్రోగ్రాం అధికారులు నూతనంగా నియమిం పబడిన డిఎంహెచ్ఓ గారికి పుష్పగుచ్ఛము మరియు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వై.వెంకట రవణ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ లు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, వి. శ్రీనివాసులు డిప్యూటీ డెమో పాల్గొన్నారు.



డిఎం అండ్ ఎచ్ఓ వెంకట రవణకు స్వాగతం పలుకుతున్న వైద్య సిబ్బంది.

# చెరువులో పడి యువకుడు మృతి



చెన్నప్ప (ఫైల్ ఫోటో)

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 01): మండల కేంద్రానికి చెందిన ఉరడి చేన్నప్ప (19) చెరువులో పడి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం ఎద్దులకు స్నానం చేపిస్తుండగా కాలుకు తాడు పడడంతో చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం తన తండ్రి కూడా మరణించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# మాడ్గుల మండలంలో ఆనందోత్సాహాల మధ్య దీపావళి వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 01): చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే నరక చతుర్థశి పర్వదిన వేడుకలను మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలలో ప్రజలంతా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కార్తీకమాస అమవాస్య రోజున లక్ష్మిదేవి జన్మదినంగా భావిస్తూ అమ్మవారి ప్రతిమలను పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించగా కొన్ని గ్రామాలలో పిండివంటలతో నోములు, వ్రతాలు నిర్వహించి బంధువులు, కుటుంబీకులతో ఆనందాన్ని పంచుకున్నారు. సాయంత్రం చిన్నారులతో కలిసి బాణాసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### విఎస్‌పిఎస్ మండల అద్యాక్షులు పెరుమాండ్ల నారాయణ

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 01) : రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కమీషన్‌ను మరుగున పడవేస్తు గతంలో వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యాక్షులు పెరుమాండ్ల నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలోవికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు పెరుమాండ్ల నారాయణ ఆధ్వర్యంలో వికలాంగుల సమస్యలపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వికలంగుల పోరాట సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాక్షులు మహమ్మద్ సలీమ్, ప్రధాన కార్యదర్శి యాచారం జంగయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల వివక్ష వీడలి, వికలాంగుల కమిషన్ మారుగున పడకుం కొనసాగించాలని వారు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వృద్ధులకు, వితంతువులకు 4000లు, వికలాంగులకు 6000ల పెన్షన్ తక్షణమే అమలు చేయాలని, లేని పక్షాన ఈ నెల16 న, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు, 20వ తారీకున ఇబ్రహీంపట్నంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారానికై నిర్వమించే సభకు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతుగంటి కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ఆశ్వ యాదమ్మ, విఎచ్‌పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీకాంత్, విఎచ్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి, ఎంఎస్‌ఎప్ నాయకులు పోతుగంటి వెంకటేష్ ,పెరుమాండ్ల విష్ణు, చలిచీమల వెంకటేష్, రాజు, గువ్వ జంగయ్య, పెంటయ్య, పోతుగంటి మహేష్, పోతుగంటి గణేష్, ఆశ్వ ప్రహలాద్, రాజు, పెరుమాండ్ల శేఖర్, పెరుమాండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మనోబలాన్ని పెంచుతాయి, యువత క్రీడలపై మక్కువతో ఆడాలి, క్రీడా స్ఫూర్తి పెంచుకోవాలి : ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు



యాచారం, మేజర్ న్యూస్, (నవంబర్ 1): క్రీడల పట్ల యువత మక్కువతో ఆడాలని, క్రీడలు శరీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడుతాయని, చెడు వ్యసనాలను దూరం చేసుకోవడంలో కూడా క్రీడలు దోహద పడుతాయని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు అన్నారు. మాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బట్టు శ్రీను దీపావళి సందర్బంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేవీపీ రాజు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఎదుగుదలకు, శారీరకంగా ఎంతో మేలు చేస్తాయని, క్రీడా స్ఫూర్తి యువత అలవర్చుకోవాలని, క్రీడలు శరీర ధర్మాన్ని కాపాడటంతో పాటు, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా దోహదం చేస్తుందని అన్నారు. చదువు తో పాటు క్రీడలు అలవర్చుకోవాలని, క్రీడాల్లో రాణించి యువత ఉన్నత శిఖరములు అధిరోహించాలని, క్రిడల పోటీలు ఇందుకు ఉపయోగకరంగా పాటుపడుతాయని, ఆటలో గెలుపోటములు పక్కన పెట్టి ఆట పై మక్కువతో నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. అనంతరం యాచారం సీఐ శంకర్ నాయక్ తో కలిసి టోర్నమెంట్ లో గెలిచిన వారికి బహుమతులు అందచేసి, అభినందించారు. మొదటి బహుమతి రూ.10,116, రెండో బహుమతి రూ. 5116, మూడో బహుమతి రూ. 2000 గా విజేతలకు అందచేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సత్యనారాయణ, ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, మాల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్, గొల్లపల్లి వెంకటేష్, హై స్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజర్ చిన్నోళ్ల శ్రీకాంత్, చెలిమల బాల కృష్ణ, మించ రాజు, వంశీ, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటియుసి 105వ ఆవిర్భవ దినోత్సవం




అబ్దుల్లాపూర్ మెట్టు, మేజర్ న్యూస్ (అక్టోబర్-31) : రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు అజ్మీర హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కుంట్లూర్ పరిధి రావినారాయణ రెడ్డి నగర్ కాలనీలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా:- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ఏఐటియుసి జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐటీయూసీ జెండా 1920, అక్టోబర్ 31న పుట్టిన జెండా ఏఐటీయూసీ అన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం దేశంలో ఆవిర్భవించిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అన్నారు. కార్మిక,ఉద్యోగం,హక్కుల సాధనకై ఉద్యమాల బాటలో ప్రయాణిస్తున్న పోరాటాల యోధులైన ఏఐటీయూసీ జెండా అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికుల హక్కుల సాధన కోసం, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మన దేశాన్ని పాలిస్తున్న తరుణంలోనే భారతదేశంలో మొట్టమొదటి యూనియన్ ప్రారంభించి ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ%శీ% చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయించినది ఏఐటీయూసీ కి గుర్తింపు ఉన్నదని తెలియజేశారు. సంఘటిత, అసంఘటిత ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దశాబ్దాల తరబడి పోరాటం చేసిందని ఏఐటీయూసీ సంఘం ఒకటే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో %దీూజ% రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, %దీశీష% అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ ప్రధాన కార్యదర్శి డవుల రాములు, సాయిలు, మల్లంపల్లి రవి, ఏఐటీయూసీ నాయకులు గడ్డం నరసింహ, జట్టి కాశీ, సామరాజు, బాలస్వామి, ధూపం నిరంజన్,ఈశ్వరయ్య, ధూపం మధు, రాములు, యాదగిరి సార్, లాలప్ప, దేవమ్మ, చందన, లక్ష్మి, ప్రియా తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు






ఆమనగల్లు , మేజర్‌న్యూస్ (నవంబర్ 01): చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా జరుపుకునే దీపావళి వేడుకలను శుక్రవారం ఆమనగల్లు పట్టణంతో పాటు మండ లంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారిణి పద్మజా ఆధ్వర్యంలో విద్యార్థినీలు దీపాలు వెలిగించి బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాల మధ్య నరక చతుర్ధశి సంబురాలు జరుపుకున్నారు. మిఠాయిలు పంపిణి చేసుకొని ఒకరికి ఒకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బాలాజీ దేవాలయంలో కబడ్డీ ప్లేయర్స్ పూజలు



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 01): దీపావళి పండగ సందర్భంగా యూపీ యోధ కబడ్డీ జట్టు ప్లేయర్స్ శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి బాలాజీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా యూపీ యోధ కబడ్డీ ప్లేయర్స్‌కి మామిడిపల్లి గ్రామానికి చెందిన యువకులు ఎల్ కె కృష్ణ, సతీష్, జయసింహ, అభిషేక్, సాయి తదితరులు వారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తిరుమల తిరుపతి దేవాలయం బోర్డు చెర్మెన్ బి ర్. నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తిరుమల తిరుపతి దేవాలయం చేర్మేన్ గా బాధ్యతలు చేపడుతున్న బి ఆర్ నాయుడును వారి నివాసంలో మార్యద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 01): మణికొండ మున్సిపల్‌లోని మణికొండ శివాలయంలో అయ్యప్ప స్వామి మాలదారణ వేసుకున్న స్వాములకు నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 1వ తేది నుండి డిసెంబర్ 14వ తారీఖు వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డిగురుస్వామి, సి. రాజేందర్‌గౌడ్ గురుస్వామి, కంట్లూరి ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, బాలరాజు, గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, ఎమ్.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్

వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు. శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను వికారాబాద్ మండలం మదనపల్లిలో అదనపు కలెక్టర్ సుధీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుధీర్ మాట్లాడుతూ... గ్రామాల్లో సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమానిని పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో వినయ్ కుమార్, సర్వే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



మదన్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్

## తీజ్ పండుగలో పాల్గొన్న పిఆర్‌టియు అధ్యక్షుడు పోల నవీన్ కుమార్



తీజ్ పండుగ ఉత్సవాలు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(నవంబర్ 01)ఃపెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి తండాలో గిరిజన సంప్రదాయ పండుగ ఐన తీజ్ పండుగ నిర్వహించారు. ఈ పండుగ దీపావళి మరుసటి రోజున జరుపుకోవడం ఆనవాయితీ. ఈ తీజ్ పండగ ఉత్సవాలలో పెద్దేముల్ పి ఆర్ టి యు అధ్యక్షుడు నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ... అనాదిగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను మనము కాపాడుకోవాలని, ఈ తీజ్ పండుగలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెట్లోళ్ల రమేష్, అంగన్వాడీ కార్యకర్త ఆర్తి భాయ్, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1): 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9, 10వ తేదిల్లో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. అవకాశాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అనితా, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



కొడంగల్, నవంబరు 1 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్ మధు సుదన్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్ పర్సన్ వాణిశ్రీ యాదవ్, సులోచనమ్మ నివాసంలో పురోహితులు కిట్టు స్వామి ఆధ్వర్యంలో కేదారిశ్వరి వ్రతం (గౌరీ నోము) ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ యాదవ్, శ్రీమాన్ యాదవ్, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఆనందాకేళి దీపావళి...

● కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి



దీపావళి వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః ఆనందాకేళి దీపావళి అని పీర్జాదిగూడ కార్పొరేషన్ 25 వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. దీపావళి పండుగ శుభ సందర్భంగా శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించి, మిఠాయిలు పంచి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రవీంద్ర చారి జనరల్ సెక్రెటరీ హరిందర్ యాదవ్, ప్రభాకర్ చారి,నరేందర్,ఇబ్రహీం, యాదగిరి, నరేందర్ రెడ్డి, యాదగిరి రాజు, సంతోష్ రెడ్డి,రంజిత్,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి పూజలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 01)ః దోమ మండల కేంద్రంలో నీ లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ పేస్టిసిడ్స్ –హార్డ్ వేర్ మరియు పలు కిరాణా షాపుల్లో గురువారం రాత్రి జరిగిన లక్ష్మి పూజల్లో దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి పాల్గొని తీర్త ప్రసాదాలు స్వీకరించారు. వ్యాపారాలు సమృద్ధిగా జరిగి క్రయ విక్రయ దారులకు లాభర్జన జరిగేలా చూడాలని రాజిరెడ్డి ఆకాంక్షించారు.

## నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1): నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ సహాయం అండగా ఉంటుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన చాకలి అంజిలమ్మకు ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ (రూ.54వేలు) చెక్కును కుమారుడు భీమప్పకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.మల్లేశ్, తిరుపతయ్యగౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్‌కే ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

మర్పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః మర్పల్లి మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామానికి చెందిన దిగ్వాల్ వీరేశం గురువారం సాయంత్రం ప్రమాదవశత్తు బావిలో పడి మృతి చెందాడు. అట్టి విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి శుక్రవారం వీరేషం అంత్యక్రియలకు 5 వేల రూపాయలు పంపగా స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ కే ఆర్ పంపిన నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నయ్య, అనంతయ్య, నగేష్, సంజీవ్, అశోక్ ,పాండు ఇక కొత్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండూరులో డ్రోన్ సర్వే పనులు ప్రారంభం

● ముందు తరాల అభివృద్ధి కోసమే డ్రోన్ సర్వే

● అధికారుల వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః తాండూరులో శుక్రవారం నాడు డ్రోన్ సర్వే పనులను ప్రారంభించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆధ్వర్యంలో అమృత్ 2.0లో భాగంగా తాండూరు మున్సిపల్ కూడా ఎన్నిక కావడంతో వివిధ అభివృద్ధి పనుల కోసం ఈ డ్రోన్ సర్వే చేస్తున్నారు. పాత తాండూరు లోని మున్సిపల్ సరిహద్దు ప్రాంతంలో డ్రోన్ ను గగనం పైకి పంపి సర్వే ను ప్రారంభించారు. రోడ్లు, మురుగు కాల్వలు, నీటి కుంటలు గుర్తించి ప్రజలకు అవసరం అయ్యే సదుపాయలు, సౌకర్యాలు కల్పించెందుకు ఈ డ్రోన్ సర్వే ఎంతగానో ఉపాయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్ స్వప్న, కమిషనార్ విక్రమ్ సీమ రెడ్డి, పలువురు అధికారులు ఉన్నారు.

## సమయ పాలన తప్పనిసరిగా పాటించాలి

● రేషన్ డీలర్‌లతో తహసీల్దార్ సమావేశం



రేషన్ డీలర్‌లతో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1): రేషన్ డీలర్‌లు తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ బియ్యం అందిస్తుందని, డీలర్‌లు సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతీ నెల 1వ తేది నుంచి 17వ తేది వరకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. దుకాణాల్లో రేషన్ డీలర్ పేరు, మొబైల్ నెంబర్, స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. చౌక ధరల దుకాణం చిరునామ తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టాలన్నారు. సమావేశంలో రేషన్ డీలర్‌లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

● తెలంగాణ రాష్ట్ర ఆధార్, ఓటరు కార్డులు ఉన్న వారి వివరాలను తప్పక నమోదు చేయాలిః కలెక్టర్ గౌతం పోట్రూ ● సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను బాబాగుడలో పరిశీలించిన కలెక్టర్



సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 01)ః రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను పకడ్బందీగా చేపట్టాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. అందులో భాగంగా శుక్రవారం శామిర్ పేట్‌లోని బాబాగూడలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తాతో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు ఇంటింటికి అతికించిన స్టిక్కర్లను పరిశీలించి, సర్వేకు సంబంధించిన ప్రొఫార్మలను పరిశీలించి ఏ విధంగా నమోదు చేస్తున్నారని, కుటుంబ సభ్యులను ఏమేమి ప్రశ్నలు అడుగుతున్నారని, మీకు ఎన్ని ఇండ్లు కేటాయించారని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ ను అడిగి తెలుసుకున్నారు.

ఈ సర్వేలో కుటుంబయజమాని గాని, సభ్యులు గాని స్వచ్ఛంధంగా తెలిపిన వివరాలను మాత్రమే ప్రోఫార్మాలలో నింపాలని కలెక్టరు సూచించారు. సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు హాజరవుతున్నారా అని ఎంపిడిఓ మమతా బాయిని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. తెలంగాణరాష్ట్ర ఆధార్, ఓటరు కార్డులు ఉన్న వారి వివరాలను తప్పక నమోదు చేయాలని కలెక్టరు సూచించారు.

# కుల గణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

## వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సిక్తాపట్నాయక్



పర్సాపూర్‌లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 1): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని వికారాబాద్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శుక్రవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్, హస్నాబాద్ గ్రామాల్లో వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి ఎన్యూమరేటర్‌లు నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే ప్రక్రియ కావడంతో ప్రభుత్వం జారీ చేసిన ప్రోఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను సేకరించాలని సూచించారు. ప్రతీ ఇంటిని తప్పనిసరిగా సందర్శించి వివరాలను సేకరించాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ దుద్యాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. సర్వేలో చేపట్టాల్సిన వివిధ అంశాలపై ఎన్యూమరేటర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషశ్రీ, ఎంపీవో జైపాల్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హస్నాబాద్‌లో ఎన్యూమరేటర్‌లతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

# జాతీయ సమైక్యతకు పునాదులు వేసింది సర్దార్ వల్లభాయ్ పటేల్ : అందెలశ్రీరాములుయాదవ్

● పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు1): జాతీయ సమైక్యతకు పునాదులు వేసినది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల లో సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పారిశుద్ధ్య కార్మికులకు వారి సేవలకు గాను చిరు సత్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ..... సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు జాతీయ ఐక్యత కోసం ఎంతగానో పాటుపడిన వారు అని భారత స్వాతంత్ర పోరాటం అనంతరం పటేల్ గారి చొరవతోనే 530 సంస్థానాలు కు పైగా భారత్ లో విలీనమై దేశం ఏకమైందన్నారు. మన తెలంగాణ రాష్ట్రాన్ని నిజాం నిరంకుశ పాలన నుండి విడిపించిన మహనీయుడు పటేల్ గారని కొనియాడారు. అదేవిధంగా పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేమని వారు లేనిదే ప్రజారోగ్యం లేదని కోవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్కచేయక విధులు నిర్వహించిన తీరు మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ స్థానిక కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్ గౌడ్, బోధ యాదగిరి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీనివాస్, జపాల సుధాకర్ యువజన సంఘం అధ్యక్షులు లింగం బిక్షపతి, యువజన సంఘం సీనియర్ సభ్యులు వెంకటాచారి, లింగం నరసింహ, గున్నాల పర్వతాలు, గున్నాల రవి, పొలమౌని సుయోధన, ఎరుకల దశరథ్, బిజెపి, బీజేవైఎం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ, దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

● ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్, ఎమ్మెల్యే

కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 01): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామ సమీపంలోని పురేనగిర గుట్టపై నూతనంగా నిర్మించతలపెట్టిన శివాలయం, దత్తాత్రేయ ఆలయ నిర్మాణాలకు శుక్రవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూద్యానాయక్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మా ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నాయక్, సభావత్ రవి, హీరాసింగ్‌నాయక్, భాస్కర్ రెడ్డి, రూప్‌సింగ్, తారాసింగ్, సుబ్బు, శంకర్, రాజా, శ్రీను ,కిషన్, తులసిరామ్, పూజారి బిచ్యా, బిక్కు, యాదగిరిరెడ్డి, చందోజీ, ఇస్లావత్ బిక్కు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఎ కాన్ఫరెన్సులో పాల్గొనేందుకు సీడ్నీ వెళ్లనున్న స్పీకర్ ప్రసాద్ కుమార్

● 14 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్న స్పీకర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 01)ఃఆస్ట్రేలియాలోని సిడ్నీ లో జరిగే 67వ కామన్వెల్త్ పార్లమెంటరి అసోసియేషన్ (సిపిఎ) కాన్ఫరెన్స్‌లో పాల్గొనడానికి నేటి నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బృందం అధికారిక విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ మరియు లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యుల బృందం నేడు రాత్రి (నవంబర్ 2, 2024) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి సిడ్నీ కి బయలుదేరుతారు.సిపిఎ కాన్ఫరెన్స్ అనంతరం స్టడీ టూర్ లో భాగంగా న్యూజిలాండ్, జపాన్, దక్షిణ కొరియా దేశాలలో పర్యటిస్తారు.అనంతరం నవంబర్ 16 న పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు తిరిగి వస్తారు.

# విద్యుత్తువైర్లు తగిలి ప్రమాదవశాత్తు సొప్ప లారీ దగ్ధం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 01): ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండా గ్రామ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ను తగిలి సొప్ప (పశుగ్రాసం) లారీ దగ్ధమైనది. శంకర్ కొండ తాండ నుండి మేడిగడ్డ తండా మాజీ సర్పంచ్ గోపి నాయక్ తమ పశువుల కోసం లారీలో తీసుకు వస్తున్న పశు గ్రాసం లారీకి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మంటలు చెలరేగి నిప్పు అంటుకొని పశుగ్రాసం పూర్తిగా దగ్ధమైనది. సమాచారం అందుకున్న కల్వకుర్తి ఫైర్ స్టేషన్ ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ బాల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.



ప్రమాదానికి గురైన సొప్పలారీ, ప్రమాదంలో కాలి పోయిన పశుగ్రాసం

# ఎయిడ్స్, క్షయ, సుఖ రోగాలపై విద్యార్థులకు అవగాహన



కీసర,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రభుత్వ ఆదేశాల మేరకు  కీసర మండల కేంద్రంలోని గర్ల్స్ హాస్టల్ జూనియర్ ఇంటర్మీడియట్ లేడీస్ హాస్టల్ కళాశాల్లో అవగాహన సదస్సు జరిగింది. వై.ఆర్.జి కేర్ స్వచ్ఛంద సంస్థ, లింకు వర్కర్ స్కీం ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హెచ్ఐవి (ఎయిడ్స్ ),క్షయ వ్యాధి,సుఖ వ్యాధులు మరియు ఆరోగ్య విషయాల పైన పూర్తి అవగాహన కల్పించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్ టి. రామిరెడ్డి సారథ్యంలో జరిగిన ఈ సదస్సులో విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిఒక్కరికి ఆరోగ్యపరమైన అనేక అంశాలను వివరించారు.  హెచ్ఐవి ఎలా వస్తుంది? ఎలా రాదు? రాకుండా తీసుకోవాల్సిన విషయాల గురించి తెలుపుతూనే ప్రతి ఒక్కళ్ళు పెళ్ళికి ముందు కానీ తర్వాత కానీ ఎవరు తెలియని వ్యక్తులతో అక్రమ సంబంధాలు, లైంగిక సంబంధాలు పెట్టుకోకూడదని సూచించారు. ఎయిడ్స్ వచ్చిన వ్యక్తిని కలిసిన, అతనితో మాట్లాడిన, కలిసి భోజనం చేసిన వ్యాధి ఎవరికి సోకదని కేవలం శారీరక సంబంధాల వలన మాత్రమే వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఇక  క్షయ వ్యాధి అంటువ్యాధి అని మనలో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటే వేరే వాళ్ళు తగ్గినా తుమ్మిన మనకి వచ్చే అవకాశం ఉన్నదని తెలుపుతూనే క్షయ వ్యాధికి పూర్తిగా మందులు ఉన్నాయని అధైర్యపడకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా తగ్గిపోతుందని సూచించారు. కార్యక్రమంలో దాదాపుగా 120 మంది విద్యార్థినులు, ప్రిన్సిపాల్ సార్ భవాని,లింక్ వర్కర్ రాణి పాల్గొన్నారు.

# పూడూర్‌లో ఘనంగా సదర్ వేడుకలు

- ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 1) :మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూర్ గ్రామంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. దీపావళి సందర్భంగా యాదవులు గ్రామంలో సదర్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. యాదవులు తమ పాడిపశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం, గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలోగాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని మల్లన్న ఆలయంలో పూజల అనంతరం వేడుకల్లో పాల్గొన్నారు.

వేడుకల్లో మేడ్చల్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మరియు మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, పెద్దగొల్ల ఎల్లంబాయి యాదవులను,దున్నపోతులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు అందరికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వామియాదవ్, నాయకులు మధుకర్ యాదవ్, శంకర్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ యాదవ్, రేగు నాగేశ్, దుండిగల్ల మహేందర్, మాజీ వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్, శ్రీకాంత్, యాదవులు గోపాల్ యాదవ్, మల్లేశ్రయాదవ్, శ్రీశైలం యాదవ్, క్రిష్ణయాదవ్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కీసర సెరినిటీలో 68వ స్కూల్ గేమ్స్

- అండర్ 14,17 క్రీడాకారులకు బహుమతులను అందజేసిన
- సెరినిటీ కరస్పాండెంట్ ఫాదర్ వర పూనార్, ఎం.ఈ. ఓ శశిధర్




కీసర,మేజర్ న్యూస్:కీసర సెరినిటీ పాఠశాల్లో 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్ శుక్రవారం జరిగాయి.  ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అండర్ 14, 17 కబడ్డీ పోటీలు సెరినీటి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించడంతో పాటు రాష్ట్ర స్థాయి ఎంపిక జరిగింది. ఈ మేరకు క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా మండల విధ్యాధికారి శశిధర్, మేడల్ జిల్లా యస్, జి, యస్ ఆనైజర్ సెక్రటరి క్రిష్టయ్యలు హాజరయ్యారు. క్రీడా పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు, కీసర మాజీ ఎంపిటిసి బెలిదె రమేష్ గుప్త స్వచ్ఛద్దంగా బోజన వసతి సౌకర్యాలను కల్పించారు. సెరినిటి కరస్పాండెంట్ ఫాదర్ వర పూనార్ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కీసర జోనల్ సెక్రటరి ప్రభాకర్, వ్యయామ ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, సెరినిటి ప్రిన్సిపాల్ మధుసూదన్ రావు, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల, వారిగా ఉమ్మడి రంగారెడ్డి నుండి రాష్ట్ర స్థాయికి అండర్ 14, 17 బాల బాలికలను ఎంపిక చేయడంతో ముగిశాయి.

# వీరాంజనేయ పొదుపు సంఘములో దీపావళి లక్ష్మి పూజా



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )వీరాంజనేయ పొదుపు సంఘములో లక్ష్మి పూజలో పాలుగోన్నా సంఘము సభ్యులు మైలారదేవపల్లి ప్రతి కుటుంబం లో పొదుపు ఎంతో అవసరం అని పొదుపు సంఘము అధ్యక్షుడు గద్దె యాదగిరి అన్నారు. దీపావళి పర్వాదినని పురస్కరించుకొని మార్కండేయ నగర్ శ్రీ వీరాంజనేయ దేవాలయం లోని పొదుపు సంఘము లో ఆలయ అధ్యక్షుడు గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహేష్ పంతులు సమక్షంలో దీపావళి లక్ష్మి పూజ నిర్వహించారు అనంతరం పొదుపు సంఘము పొదుపు సంఘము నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘములో ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పొదుపు చేసుకొని వారి వ్యక్తిగత జీవితం లో ఫైనాన్సర్ లా పై ఆధారపడకుండా పొదుపు సంఘములో పొదుపు చేసుకొని తక్కువ వడ్డీ తో రుణాలు తీసుకొని ఆనందంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమం లో గద్దె కృష్ణ పొదుపు సంఘము అధ్యక్షుడు గద్దె యాదగిరి ప్రధాన కార్యదర్శి బస కృష్ణ కోశాధికారి ధనుంజయ సంఘము సభ్యులు అరుణ్ వినయ్ భానుచందర్ జగదీష్ సూరి విజయ్ మల్లేష్ రావుల నవీన్ తదితరులు పలుగోన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్
- మదనపల్లిలో సర్వేను ఆకస్మీకంగా తనీఖీ చేసిన అదనపు కలెక్టర్



మదనపల్లిలో సర్వేను ఆకస్మీకంగా తనీఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్.

వికారాబాద్,మేజర్న్యూస్(నవంబర్ 01)ఃరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు.శుక్రవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ఆయన  వికారాబాద్ మండలం మదనపల్లిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల్లో సర్వే నిమిత్తం వెళ్లినప్పుడు ఇంటి యజమానిని పూర్తి వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు.యజమాని ఇచ్చిన వివరాలను మాత్రమే  ప్రొఫార్మాలో పొందుపరచాలని ఆయన సూచించారు.ఎలాంటి  తప్పులు లేకుండా  ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్, సర్వే అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.


# కుల గణనకు ప్రజలందరూ సహకరించాలి

– ఎంపిడిఓ కుసుమమాధురి



ఆమనగల్లు, మేజర్న్యూస్(నవంబర్ 01): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సేకరిస్తున్న కుల గణనకు ప్రజలందరూ సహకరించాలని ఎంపీడీవో కుసుమమాధురి కోరారు. శుక్రవారం ఆమనగల్లు మండలం చెన్నంపల్లి గ్రామంలో కుల గణన సర్వేను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వేలో భాగంగా ఎన్యు మరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల యజమానులను గుర్తించి స్టిక్కరింగ్ వేయడం ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ స్టిక్కరింగ్ అనంతరం కుటుంబ గణనను ఇన్యుమారేటర్లు చేపడతారని ఆమె పేర్కొన్నారు. కుల గలనకు ప్రజలందరూ తమ సంపూర్ణ సహకారం అందించాలని ఆమె కోరారు. అదేవిధంగా ఆమనగల్లు మున్సిపాలిటీలో కమిషనర్ వసంత కుల గనన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్న్యూస్ (నవ ంబర్ 01) : దీపావళి పండుగ సందర్భంగా గండిపేట్ మండలంలోని వాడవాడలు టపాసులు కాలుస్తూ ఆనందంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు దీపావళి పండుగ సందర్భంగా కేదారేశ్వర వ్రతంతో పాటు లక్ష్మి పూజలు చేసిన వ్యాపారులు, వారి వారి నివాసాలకు దీపాలను వెలిగించి ఆ దీపాల కాంతల్లో ధగధగలాడుతున్న నివాసాలు

# దీపావళి సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 01) : దీపావళి ఉత్సవాల్లో సదర్ ఉత్సవాలు ఎంతో ప్రత్యేకతను చాటుతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని కోకాపేట్‌లో యాదవ సోదరులు నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దున్నపోతుల చిత్ర విచిత్ర విన్యాసాలను చూసి ఉత్రూతలూగిపోయారు. అనంతరం తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పాడి పశువులను పూజించే గొప్ప సంస్కృతి మన దేశ సంస్కృతిలో ఇమిడి ఉందన్నారు. ఈ కార్యక్రమానికి తనను పిలువడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నాయకులు అంజన్, డివిజన్ అధ్యక్షులు భిక్షపతి యాదవ్, రాజేష్, కోకాపేట్ యాదవ్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 01) : దీపావళి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ దీపావళి ఉత్సవాల్లో పాల్గొనడం, అందరినీ కలుపుకొని పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని కౌన్సిలర్ ఉషారాణి స్థానిక ముస్లిం మహిళలతో కలిసి దీపావళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో దీపావళి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్ని మతాల వారు స్వచ్ఛందంగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారని కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో కలిసి టపాసులు కాల్చారు. ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో దోహద పడుతాయి - రాజేందర్ రెడ్డి



యాచారం , మేజర్ న్యూస్,(నవంబర్ 1): శారీరకంగా, మానసికంగా క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయాని, మట్టిలో మాణిక్యాలు క్రీడాల ద్వారానే వెలుగులోకి వస్తారని యాచారం మండలం సహకార బ్యాంకు చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి అన్నారు . దీపావళి సందర్భంగా గున్ గల్ గ్రామ యువకుడు తోటి రెడ్డి ప్రశాంత్ రెడ్డి %బ్రూా% ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గున్గల్ గ్రామం లో నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, క్రీడలు నేటి సమాజం లో ఎంతో అవసరం అన్నారు, శారీరకంగానే కాకుండా, ఆరోగ్యం, మానసిక ఎదుగుదల క్రీడల వల్లే సాధ్యం అని అన్నారు. అనంతరం ఫైనల్లో గెలిచిన కొంచరి శివ టీమ్ కి మొదటి మహుమతి రూ.10000 నగదు అందచేశారు, రెండవ బహుమతి రూ.5000 నగదు ఇక్కె వెంకటేష్ టీమ్ కి అందచేశారు, బ్యాటింగ్ లో నైపుణ్యం ప్రదర్శించిన మహేష్ కి, బౌలర్ మల్లగాళ్ల జగదీష్ కి, మ్యాన్ అఫ్ ది సిరీస్ పంతంగి అనిల్ కి ట్రోఫీలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జి రామ కృష్ణ , బాసాని బుచ్చిరెడ్డి, కషమళ్ళ శ్రీనివాస్, గిరామోని రవీందర్, సింగంరావ్ భీమ్, బుర్కి అశోక్, పూజారి రాకేష్, పంతంగి సురేష్, గొట్టం మహేష్, గున్ గల్ ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ఆకృతి ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో గణిత మేళా





షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 01 ) : షాబాద్ మండలంలో ఆకృతి ప్రాజెక్టు వారు ఎంపీపీస్ వెంకమ్మగూడ, ఎంపీయుపిఎస్ చందన వెల్లి, ఎంపీపీ ఎస్ అంతారం, కుర్వగూడ ,కేసారం పాఠశాలల్లో విద్యార్థులకు గణిత మేళ పెట్టారు. ఈ గణితం ద్వారా విద్యార్థులకు కూడికలు తీసివేతలు ఒకట్లు పదులు వందల స్థానాలు మరియు బాగాహారాలు ఆటల రూపంలో చాలా సులభంగా అర్థమవుతాయి. ఈ ఆటలలో విద్యార్థులు ఎంత చురుకుగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమమ%శీ%లో ఎంఈఓ లక్ష్మణ్ సార్ ఎంపీపీఎస్ వెంకమ్మగూడ పాఠశాల ఏఏపీసీ చైర్మన్. సరిత ,యాక్టివ్ పేరెంట్స్.రిత,అంగన్‌వాడీ టీచర్: వినోద, సింహార్ధి నాయుడు ,ఎంపీయూపిఎస్ చందనవెల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులుకుతుబుద్దీన్ ,కో-ఆప్టెడ్ నర్సిములు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు మరియు ఆకృతి ప్రాజెక్టు జిల్లా అకాడమీ కోఆర్డినేటర్ కే.శ్రీను యాదవ్, ఫీల్డ్ ఆఫీసర్లు బిక్షపతి ప్రవళిక, నవిత, సంతోష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కామారెడ్డి ఎమ్మెల్యేను కలిసిన చేవెళ్ల బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 1) ః బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ నాయకులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని స్వస్థలం కామారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని బీజేపీని పటిష్టపర్చాలని, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారమే లక్ష్యంతో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది వైఫల్యం పాలనపై ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కిష్టమోళ్ల త్రినేత్ర, ఆనంద్‌గౌడ్, జయసింహారెడ్డి, శ్రీతంరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇన్యూమిరేటర్స్ ఎన్యూమరేషన్ బ్లాక్ సూపర్ వైసార్లకు శిక్షణ తరగతులు నిర్వహించిన జిహెచ్ఎంసి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ రాయల్ హయత్ ఫంక్షన్ హాల్ లో ఇన్యూమీరేటర్ లకు ఎన్యూమీరేషన్ బ్లాక్ సూపర్ వైసార్లకు ప్రభుత్వం నిర్వహించనున్న సర్వే కు సంబంధించిన సిబ్బందికి మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఏసి సామ్రాట్ డిసి రవికుమార్ ఏఎంసి జాయప్రకాష్ ఏసీపీ శ్రీధర్ మాస్టర్ ట్రైనర్స్ శ్రీకాంత్ వాసీమ్ తదితరులు పాలుగోన్నారు.

## గణేష్ నిమర్జనంలో గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 01): కడ్తాల్ మండల కేంద్రంలోని శివాజీ కాలనీలో ఈ యేడాది సెప్టెంబర్ 20న రాత్రి 8గంటల సమయంలో నిర్వహించిన గణేష్ నిమర్జనం సందర్భంగా చెరువు వద్ద క్రూన్ డ్రైవర్ గంగునాయుడు అనే వ్యక్తి నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్ల క్రేన్ యొక్క ఇనుపకొండి తెగిపోయి ఇదే గ్రామానికి చెందిన గోరటి రాములు (45) , ఇతని భార్య గోరటి సునితలపై పడడంతో రాములు, సునితలు తీవ్ర గాయాలకు గురయ్యారని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. ఈ మేరకు క్షతగాత్రులైన భార్యభర్తలను వెంటనే హైద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా శస్త్రచికిత్స అనంతరం రాములును హైదరాబాద్‌లోని రిహాబిలేషన్ సెంటర్‌కు తరలించి చికిత్స అందిస్తుండగా అక్టోబర్ 31న ఉదయం రాములు మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. ఈమేరకు మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (నవంబర్ 01) : మండల పరిదిలోనిని వెల్జాల్ గ్రామ పంచాయతీలో పారిశుద్య కార్మికుడుగా పనిచేస్తున్న బ్యాగరీ(చింతకుంట) నరసింహ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ గురువారం మృతి చెందడం జరిగింది. నరసింహ మృతి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి మృత ుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మృతుని దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం 3వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. అదేవిధంగా గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ 2వేల రూపాయలు, మాజీ ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ 1వెయ్యి ఆర్థిక రూపాయలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అబ్బాస్ 1వెయ్యి రూపాయలు మొత్తం 7వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీల అధ్యక్షులు ఎండి ఆరిఫ్, నాయకులు ఎల్ మల్లేష్, ఎల్ దేవేందర్, పులిజాల విష్ణు, చింతకాయల లక్ష్మణ్, యాదగిరి, ఏం రమేష్, పులిజాల నర్సింహ్మా, టి. రమేష్, వి రాజు, వి లక్ష్మణ్, వి అంజి, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు వి. జంగయ్య, మంద రాములు, దుళ్ల మెసయ్య, యాదమ్మ, వి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు01) ః ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామం వెంకటేశ్వర హాచరీస్‌లో రెండు రోజుల క్రితం విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా షాక్‌కు గురైన చంద్రశేఖర్ రెడ్డి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రికి చలించగా రెండు రోజుల పాటు చికిత్స పొందిన అనంతరం చనిపోయినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం కొనసాగిస్తూ, గత పది సంవత్సరాలుగా హాచరీస్‌లో పనిచేస్తున్నాడు. హాచరీస్ యాజమాన్యం తగిన నష్ట పరిహారం చెల్లించి మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.